హృషీకేశ్ మరియు బదరికాశ్రమములో నిర్వహించనున్న శాంతిసుందరకాండ పారాయణ, భగవద్రామానుజుల విగ్రహ ఆవిష్కరణ, అష్టాక్షరి మంత్రజపము, హోమములలో పాల్గొనదలచిన భగవద్బంధువులు, తమ శక్త్యానుసారము కైంకర్యములు, ధన లేక ద్రవ్యరూపములో సమర్పించవచ్చును.

Account Details :
SRI RAMANUJA KRATHU
A.C.No. 1179101027445
Canara Bank, Branch : Dilsukhnagar
IFSC Code : CNRB0001179

**అత్యంత అరుదుగా మాత్రమే లభించే ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకుని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.**

ఇతర వివరములకు సంప్రదించండి

సీతానగరం, శ్రీరామ్‌నగర్ ఆఫీసులు

మరియు

1. డా.టి.రామనాథ్ / శ్రీమతి లక్ష్మి, హైదరాబాద్ ఫోన్ : 94416 57067
2. శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు / శ్రీమతి సుధ, హైదరాబాద్ 92465 30515, 94412 34003
3. శ్రీమాన్ వేణుగోపాల్, హైదరాబాద్ 94404 82325
4. శ్రీమాన్ వర్మ, విశాఖపట్నం 99898 19666
5. శ్రీ విశ్వనాధరాజు, హైదరాబాద్ 98669 15555
6. శ్రీ ప్రభాకర రావు, కరీంనగర్ 93470 76804
7. శ్రీమాన్ రఘుస్వామి, విజయవాడ 99598 35470
8. శ్రీమాన్ సూర్యనారాయణ, జీవా 98661 29775
9. శ్రీమాన్ మురళీ 92461 56720

జై శ్రీమన్నారాయణ

శ్రీమతే రామానుజాయనమః

జై బదరీ విశాల్

శ్రీరామానుజ సహస్రాబ్ది ప్రయుక్త

# శ్రీరామానుజ క్రతు

బదరీనాథ్






భగవద్రామానుజుల సహస్రాబ్ది చినజీయర్‌స్వామివారి షష్ట్యబ్ది సందర్భంగా 19.9.2016 నుండి 26.9.2016 వరకు బదరీనాథ్ క్షేత్రంలో శ్రీరామానుజ క్రతు, సమతామూర్తి విగ్రహస్థాపన మరియు హృషీకేశ్‌లో శాంతిసుందర పారాయణ జరుగనున్నది.

**భక్తకోటికి సాదర సమాహ్వానం!**

ఉన్నత హిమాలయ పర్వత శిఖరాలపై, శ్రీమన్నారాయణుడు జీవకోటిని ఉద్ధరించడానికి నరనారాయణులుగా అవతరించారు. అదే పరమపవిత్రమైన బదరీనాథ్ దివ్యదేశం. తానే గురు, శిష్యులుగా పర్వతరూపంలో నరనారాయణులై మానవజాతికి మోక్షప్రదాయిని శ్రీమదష్టాక్షరీ మహామంత్రాన్ని అనుగ్రహించారు. మంత్రము సనాతనమైనా, కాలక్రమముగా జనబాహుళ్యము దాని ప్రయోజనము పొందలేకపోవుటవలన, ఆదిశేషుడు భగవద్రామానుజులుగా శ్రియ: పతి యొక్క ఆజ్ఞానుసారము భూతపురియందు శ్రీకేశవ యజ్వ, కాంతిమతి తాయారు దంపతులకు శాలివాహన శకము 1017, పింగళి నామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమీ, గురువారం రాత్రి ఆర్ద్రానక్షత్రమున శ్రీపెరుంబుదూరులో అవతరించారు. వారు అవతరించి ఇప్పటికి 999 సంవత్సరాలు పూర్తి చేసుకుని సహస్రాబ్దిలో అడుగుపెడుచున్నారు. అష్టాక్షరీ మహామంత్రము కఠిన నియమావళితో కొంతమందికే అందుబాటులో ఉండుట రామానుజులకు క్లేశము కల్గించెను. పరమ ఉదారులైన భగవద్రామానుజులు తాను నరకానికి వెళ్ళుటకు కూడా సిద్ధపడి గురు ఆజ్ఞకు వ్యతిరేకంగా, గుడి గోపురమెక్కి జనబాహుళ్యానికి అష్టాక్షరీ మంత్రాన్ని కృప చేశారు.

అట్టి రామానుజుల దివ్యాజ్ఞను, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకొని వెళ్లి, కుల, గోత్ర, లింగ భేదములకతీతంగా సర్వజనులకు పంచసంస్కారములను అనుగ్రహించి, పంచములకు కూడా ఆలయ ప్రవేశ అవకాశం కల్పించింది శ్రీశ్రీశ్రీ పెద జీయర్ స్వామిగారు. వారు 1958లో బదరికాశ్రమంలో అష్టాక్షరీక్షేత్రాన్ని నెలకొల్పి భగవద్బంధువులకు బదరీనాధుని దర్శనంతోపాటు అష్టాక్షరీ అనుష్ఠానానికి అనుకూల క్షేత్రాన్ని ఏర్పరిచినారు. ఆవిధంగా పెద్దస్వామివారు నాటిన రామానుజ సిద్ధాంత బీజమును పెంచి, పోషించి వటవృక్షంగా అభివృద్ధి చేసినది మన ఆచార్యులు శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామివారు. అట్టి చినజీయర్స్వామివారి షష్ట్యబ్ది మరియు రామానుజ సహస్రాబ్ది ఒకే సంవత్సరంలో రావడం చాల విశేషం.

ఒకరు ఆధ్యాత్మిక సమసమాజాన్ని నిర్మించిన యతిరాజైతే (రామానుజులు), మరొకరు వెయ్యి సంవత్సరముల తరువాత కూడా వారి దివ్యాజ్ఞను 'వర్ధతాం, అభివర్ధతాం' అంటూ జన బాహుళ్యంలోనికి క్రియారూపంలో తీసుకుని వెళ్ళడంలో కృతకృత్యులు (చినజియర్ స్వామివారు.)

భగవద్రామానుజ సహస్రాబ్ది, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ షష్ట్యబ్ది సందర్భములో ఒక విశిష్ట కార్యక్రమము బదరీనాథ్లో నిర్వహించాలని బదరీ కమిటీవారు సంకల్పించారు. ఎందుకంటే అష్టాక్షరీ మంత్ర ప్రదాత పర్వతరూపంలో నరనారాయణులుగా వేంచేసియున్నది బదరీక్షేత్రం. అది సామాన్య జనులందరికీ అనుగ్రహించిన రామానుజుల 'సహస్రాబ్ది' ఇప్పుడు జరుపు కుంటున్నాము. అక్కడ అష్టాక్షరీ క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తూ మంత్రానుష్ఠానయోగ్యంగా చేస్తున్న చినజీయర్స్వామివారి షష్ట్యబ్ది సందర్భంగా క్రతువు జరుపుకొనడానికి ఇంతకంటే విశేష సందర్భమేముంటుంది? పరమ కారుణికులైన రామానుజులు కృపచేసిన ఆధ్యాత్మిక సేవలకు కృతజ్ఞతగా బదరీనాథ్లో రామానుజుల శిలారూపాన్ని (విగ్రహమును) నెలకొల్పాలన్న BAKASS నిర్ణయాన్ని శ్రీస్వామివారు స్వాగతించారు. వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుపు కొనుటకు అనుమతించారు.

శ్రీశ్రీశ్రీ స్వామివారు చాతుర్మాస్య దీక్ష తరువాత సెప్టెంబర్ 18 నుండి 25 వరకు బదరీయాత్ర సంకల్పించారు. ఆ సమయంలోనే శ్రీస్వామివారు అక్కడ 'సమతామూర్తి' పేరుతో భగవద్రామానుజుల విగ్రహ స్థాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

## కార్యక్రమ వివరములు

**18.9.2016, ఆదివారం, సాయంత్రం 6.00 గం.లకు**
వైకుంఠరాముని సన్నిధిలో విష్ణుసహస్రనామ పారాయణ, సాయంకాల ఆరాధన, ప్రసాద వితరణ

**19.9.2016, సోమవారం, ఉదయం 8.00 గం.లకు**
తీర్థగోష్ఠి, ప్రసాదవితరణ, శాంతిసుందరకాండ పారాయణ
సాయంత్రం : హనుద్వాహనంపై వైకుంఠరాముడు, పురప్పాడు

**20.9.2016, మంగళవారం, ఉదయం 8.00 గం.లకు**
తీర్థగోష్ఠి, ప్రసాదవితరణ, యాగశాలలో శాంతిసుందరకాండ పారాయణ సమాపన.

**21.9.2016, బుధవారం, ఉదయం** – బదరీయాత్ర – హృషీకేశ్ నుండి

**22.9.2016, గురువారం, ఉదయం** – సమాశ్రయణములు (అష్టాక్షరీక్షేత్రం, బదరీనాథ్)

### భగవద్రామానుజుల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం

**23.9.2016 శుక్రవారం నుండి 25.9.2016 ఆదివారం వరకు**
అష్టాక్షరీమంత్ర జపము – శ్రీశ్రీశ్రీ స్వాములవారి ప్రత్యక్ష పర్యవేక్షణలో

**25.9.2016, ఆదివారం రాత్రికి** – పిప్పల్కోట్

**26.9.2016, సోమవారం, ఉదయం** – జీయర్మఠ్ – హృషీకేశ్

**27.9.2016, మంగళవారం** – శ్రీవారి తిరుగు ప్రయాణం